# హర్షిత్ ఇనిస్టిట్యూట్

చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in

ఉచిత Online Exams కొరకు www.99vidya.com

## INDIAN POLITY

### రాజమన్నార్ కమిటీ, సర్కారియా కమీషన్, M.M పూంచీ కమీషన్, నీతి అయోగ్

**1) రాజమన్నార్ కమిటీని ఏ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది?**
1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ రాష్ట్రం
3) తమిళనాడు 4) పశ్చిమబెంగాల్

**2) రాజమన్నార్ కమిటిని ఏ సంవత్సరంలో నియమించారు?**
1) 1965 2) 1966
3) 1968 4) 1969

**3) రాజమన్నార్ కమీషన్‌ను ఎందుకు నియమించారు?**
1) కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు
2) కేంద్ర - రాష్ట్ర సంబంధాల పరిశీలనకు
3) ముంబాయి అల్లర్లపై
4) రాజ్యాంగ సమీక్ష కోసం

**4) రాజమన్నార్ కమిటిని నియమించిన రాష్ట్ర ప్రభుత్వ పార్టీ ఏది?**
1) AIADMK 2) DMK
3) తెలుగుదేశం పార్టీ (TDP)
4) తృణమూల్ కాంగ్రెస్

**5) P.V. రాజమన్నార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజమన్నార్ కమిటి తన నివేదికను ఎపుడు సమర్పించింది?**
1) 27 ఫిబ్రవరి 1971 2) 27 మార్చి 1971
3) 27 మే 1971 4) 27 ఆగష్టు 1971

**6) జస్టిస్ P.V. రాజమన్నార్ అధ్యక్షతన నియమించిన కమిటీలోని ఇతర ఇద్దరు సభ్యులు ఎవరు?**
1) లక్ష్మణస్వామి మొదలియార్, P. రంగారెడ్డి
2) P.P. చంద్రారెడ్డి, లక్ష్మణనాయుడు
3) రఘురామ్ సుబ్రమణ్యన్, రాం నరేష్
4) లక్ష్మణస్వామి, మొదలియార్, P.P. చంద్రారెడ్డి

**7) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఏక రాజకీయ పార్టీ పాలన.
బి. కేంద్ర ప్రణాళిక రచన, ప్రణాళిక సంఘం యొక్క పాలన.
సి. రాష్ట్రాలకు ఆర్థిక వనరులు తగినన్ని లేకపోవడం, కేంద్రం మీద ఆధారపడటం.
రాజమన్నార్ కమిటి దేశంలో ఉన్న ఏకకేంద్ర ధోరణులకు కొన్ని కారణాలను గుర్తించింది. పై వాటిలో అవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**8) క్రింది వాక్యాలను గమనించండి?**
ఎ. రాజ్యసభకు రాష్ట్రపతి 12 మంది విశిష్ట వ్యక్తులను నియమించే పద్ధతిని రద్దు చేయాలి.
బి. కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రాలవారిగా ప్రాతినిధ్యం ఉండాలి.
సి. ఉమ్మడి జాబితాలోని అంశాలన్ని రాష్ట్రాలకు బదిలీ చేయాలి.
పై స్టేట్‌మెంట్లలో రాజమన్నార్ కమిటీ సిఫారసులకు సంబంధించి సరైన వాక్యాలు ఏవి?
1) ఎ, బి 2) బి, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

**9) అఖిల భారత సర్వీసులైన లను రద్దు చేయాలని పేర్కొన్నది కింది వాటిలో ఏది?**
1) ఆనంపూర్ సాహెబ్ తీర్మానం
2) రాజమన్నార్ కమిటీ
3) సర్కారియా కమీషన్
4) M.M. పూంచీ కమీషన్

**10) ప్రధాని అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక అంతర్‌రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేసినది?**
1) M.M. పూంచీ కమీషన్ 2) సర్కారియా కమీషన్
3) P.V. రాజమన్నార్ కమీషన్
4) శ్రీకృష్ణ కమీషన్

**11) కేంద్ర - రాష్ట్ర సంబంధాలపై అధ్యయనానికి ఏర్పాటు చేసిన మొదటి కమీషన్?**
1) రంజిత్‌సింగ్ సర్కారియా
2) M.M. పూంచీ కమీషన్
3) రమణ్‌సింగ్ సర్కారియా
4) P.V. రాజమన్నార్ కమీషన్

**12) సర్కారియా కమీషన్‌ను నియమించినపుడు భారత ప్రధానమంత్రి ఎవరు?**
1) రాజీవ్‌గాంధీ 2) ఇందిరాగాంధీ
3) చరణ్‌సింగ్ 4) V.P. సింగ్

**13) సర్కారియా కమీషన్‌లోని ఇతర సభ్యులు .......**
1) B. రామచంద్రన్, S.R. సింగ్
2) S.R. సేన్, B. శివశంకర్
3) B. శివరామన్, S.R. గుప్తా
4) S.R. సేన్, B. శివరామన్

**14) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. జాతీయ సమైక్యతను పరిరక్షించడంలో అఖిల భారత సర్వీసులు ప్రాథమిక సంస్థలుగా పని చేస్తాయని M.M. పూంచీ కమీషన్ పేర్కొంది.
బి. అఖిల భారత సర్వీసు ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వాలు క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సర్కారియా కమీషన్ సూచించింది.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బిమాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**15) సర్కారియా కమీషన్ సిఫారసులకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి ?**
ఎ. కేంద్ర-రాష్ట్ర సంబంధాలను మెరుగుపరచడానికి అంతర్‌రాష్ట్ర మండలి శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలి.

బి. అవశిష్టాంశాల్లోని పన్నులకు సంబంధించిన అధికారం పార్ల మెంట్ పరిధిలోనే ఉండాలి.
పై వాటిలో సర్కారియా సిఫారసు చేసినవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**16) సర్కారియా కమీషన్ గరవ్నర్ పాత్రపై ప్రత్యేక సిపార్సులు చేసింది. వాటికి సంబంధించి........**
ఎ. వివాదాస్పదం కాని, ఏదైనా రంగంలో ప్రసిద్ధ వ్యక్తిని మాత్రమే గవర్నర్‌గా నియమించాలి.
బి. తన సొంత రాష్ట్రానికి కూడా ఆ వ్యక్తిని గవర్నర్‌గా నియమించ వచ్చు.
సి. గవర్నర్‌ను నియమించే ముందు ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్ప నిసరిగా సంప్రదించాలి.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) సి మాత్రమే
3) ఎ, సి 4) బి, సి

**17) అంతర్ రాష్ట్ర మండలిని పునర్ వ్యవస్థీకరించాలని సిఫారసు చేసినది?**
1) M.M. పూంచీ కమీషన్ 2) శ్రీకృష్ణ కమీషన్
3) సర్కారియా కమీషన్ 4) రాజమన్నార్ కమీషన్

**18) కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై అధ్యయనం చేసి తగిన సూచనలు చేసేందుకు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మదన్‌మోహన్ పూంచీ నేతృత్వంలో ఒక కమీషన్‌ను ఎపుడు ఏర్పాటు చేశారు?**
1) 28 ఫిబ్రవరి 2007 2) 28 మార్చి 2007
3) 28 ఏప్రిల్ 2007 4) 28 మే 2007

**19) M.M. పూంచీ కమీషన్‌లో కింది వానిలో ఎవరు సభ్యుడు కాదు?**
1) వినోద్ కుమార్ దుగ్గల్
2) ధీరేంద్రసింగ్ 3) N.R. మాధవ మీనన్
4) P.R. మాధవకృష్ణ

**20) M.M. పూంచీ కమీషన్ తన నివేదికను 20 ఏప్రిల్ 2010న సమర్పించింది. పూంచీ కమీషన్ తన నివేదికలో ఎన్ని అధ్యాయాలు (Volumes) ఉన్నాయి.?**
1) ఐదు 2) ఆరు
3) ఏడు 4) తొమ్మిది

**21) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. పూంచీ కమీషన్ మూడవ అధ్యాయంలో ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి కొన్ని సూచనలను చేసినది.
బి. పూంచీ కమీషన్‌లోని ఐదవ అధ్యాయనంలో తీవ్రవాదం, నక్సలిజం, తిరుగుబాట్లు, మత కల్లోలాలు, హింస వంటి అంశాలతో కూడిన జాతీయ అంతరంగిక భద్రతకు సంబంధించి సూచనలు చేయబడినవి.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**(22-25) కింది ఇచ్చిన అంశాలలో ఒక్కోదానిలో రెండు స్టేట్‌మెంట్లు న్నాయి. వాటిలో ఒకదాన్ని 'నిశ్చిత వాక్యం' (A) అనీ, రెండవదాన్ని హేతువు (R) అనీ పేర్కొనడమైంది. మీరు రెండు స్టేట్‌మెంట్లనూ జాగ్రత్తగా పరిశీలించి, కింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించుకొని, ఈ రెండు అంశాలకు సరైన సమాధానం ఎంపిక చేయండి**
1) A మరియు R లు రెండూ విడివిడిగా వాస్తవాలే. A కి R సరైన వివరణ.
2) A మరియు R లు రెండూ విడివిడిగా వాస్తవాలే.కాని A కి R సరైన వివరణ కాదు.
3) A వాస్తవం R అవాస్తవం.
4) A అవాస్తవం R వాస్తవం.

**22)** నిశ్చితవాక్యం **(A):** కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన వ్యక్తికి ఆ పార్టీ అధికారంలో లేని, సంకీర్ణ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలలో గవర్నర్‌గా నియమించకూడదని సర్కారియా కమీషన్ సిఫార్సు చేసింది.
**హేతువు (R):** క్రియాశీల రాజకీయాలను దూరంగా ఉన్న వ్యక్తికి, రాష్ట్ర రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తిని గవర్నర్‌గా నియమించాలని సర్కారియా కమీషన్ సిఫారసు చేసింది.

**23)** నిశ్చితవాక్యం **(A):** M.M. పూంచీ కమీషన్ సమర్పించిన మొదటి అధ్యాయంలో కేంద్ర - రాష్ట్ర సంబంధాల పరిణామక్రమాన్ని వివరించడం జరిగింది.
**హేతువు (R):** మతకల్లోలాల సమయంలో కేంద్ర బలగాలను రంగంలోకి దింపేందుకు రాష్ట్ర ప్రభుత్వ అంగీకారం అడ్డంకి కాకూడదని M.M. పూంచీ కమీషన్ సూచించింది.

**24)** నిశ్చితవాక్యం **(A):** 13 ఆగష్టు 2014న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానం ద్వారా ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో నీతి అయోగ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది
**హేతువు (R):** నీతి అయోగ్ ఒక సలహా పూర్వక సంస్థ మాత్రమే. ఇందులో ప్రధానమంత్రి ఎక్స్ అఫీషియో అధ్యక్షుడిగా ఉంటాడు.

**25)** నిశ్చితవాక్యం **(A):** నీతి అయోగ్‌లో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కీలకపాత్ర పోషిస్తాయి.
**హేతువు (R):** నీతి అయోగ్‌కు నిధులు కేటాయించే అధికారం కలదు.

**26) నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎపుడు ప్రకటించారు?**
1) 1 జనవరి 2014 2) 1 జనవరి 2015
3) 1 మార్చి 2015 4) 1 ఏప్రిల్ 2015

**27) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. నీతి ఆయోగ్‌కు ఒక ఉపాధ్యక్షుడిని ప్రధాన మంత్రి నియమిస్తాడు.
బి. నీతి ఆయోగ్‌కు ఒక సెక్రెటేరియట్ ఉంటుంది.
సి. నీతి ఆయోగ్ యొక్క పూర్తికాల సభ్యులు - V.K. సారస్వత్, బిబేక్ దేబ్రాయ్.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ, బి 2) బి,సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

**28) నీతి ఆయోగ్ మొదటి సమావేశం 'టీమ్ ఇండియా' పేరుతో ప్రధాని అధ్యక్షతన న్యూఢిల్లీలో ఎపుడు జరిగింది?**
1) 6 జనవరి 2015 2) 6 ఫిబ్రవరి 2015
3) 6 మార్చి 2015 4) 6 ఏప్రిల్ 2015

**29) నీతి అయోగ్‌కు సంబంధించి.......**

ఎ. నీతి ఆయోగ్‌కు ఆర్థికాంశాలతోపాటు జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యం ఉన్న విషయాలపై సూచనలనిస్తుంది.

బి. నీతి ఆయోగ్ ప్రాంతీయ మండలికి ప్రధాన మంత్రిగాని లేదా అతను నియమించిన వ్యక్తి గాని అధ్యక్షత వహిస్తాడు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఏదీకాదు

**30) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. నీతి ఆయోగ్ సలహా సంఘం మాత్రమే.

బి. నీతి ఆయోగ్‌లో పాలక మండలి ప్రధానపాత్ర పోషిస్తుంది.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఏదీకాదు

**31) నీతి ఆయోగ్ అధ్యక్షుడిగా ఎవరు ఉంటారు?**

1) ప్రధానమంత్రి 2) కేంద్ర ఆర్థికమంత్రి

3) కేంద్ర హోంమంత్రి 4) రాష్ట్రపతి

**32) నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు అరవింద్ పనగారియాకు సంబంధించి కింది వాక్యాలను చదవండి?**

ఎ. ఇతను ఆసియా అభివృద్ధి బ్యాంకులో ఛీఫ్ ఎకనామిస్ట్‌గా ఉండినారు.

బి. ఇతను కేంద్రమంత్రి హోదాను కల్గి ఉంటాడు.

సి. నీతి ఆయోగ్‌కు ఉపాధ్యక్షుడిగా 5 జనవరి 2015న నియమితులయ్యాడు.

డి. ఇండో-అమెరికన్ అయిన ఇతను అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఉన్న కొలంబియా యూనివర్సిటీలో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ, బి, సి 2) బి, సి, డి

3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**33) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. నీతి ఆయోగ్ మొదటి సమావేశం 'టీమ్ ఇండియా' పేరుతో న్యూఢిల్లీలో 6 ఫిబ్రవరి 2015న జరిగింది.

బి. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి తప్ప అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్‌లు హాజరయ్యారు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఏదీకాదు

**34) సర్కారియా కమీషన్ సిఫారసులకు సంబంధించి కింది అంశాలను చదవండి?**

ఎ. అవశిష్ట అంశాల్లోని పన్నులకు సంబంధించిన అంశాలు మాత్రమే పార్లమెంట్ పరిధిలో ఉండాలని పేర్కొన్నారు.

బి. జాతీయాభివృద్ధి మండలి పేరును "జాతీయ ఆర్థికాభివృద్ధి మండలి'గా మారుస్తూ దానికి రాజ్యాంగ బద్ధత కల్పించాలని సూచించారు.

సి. తన సొంత రాష్ట్రానికి ఆ వ్యక్తిని గవర్నర్‌గా నియమించవచ్చుని సూచించారు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మత్రమే 2) ఎ, బి

3) బి, సి 4) ఎ, బి, సి

**35) దేశంలో మతకల్లోలాలు చెలరేగినపుడు రాష్ట్రాల అభిప్రాయంతో సంబంధం లేకుండా కేంద్రం కొంతకాలం పాటు కేంద్ర బలగాలను రాష్ట్రంలో దింపేందుకు వీలు కల్పించేలా మత కల్లోల బిల్లులో సవరణ చేయాలని సూచించిన కమీషన్?**

1) M.M. పూంచీ కమీషన్

2) సర్కారియా కమీషన్

3) రాజమన్నార్ కమీటి

4) వీరప్పా మొయిలీ కమిటీ

సాక్షి ఇన్‌స్టిట్యూట్

**రాజమన్నార్ కమిటీ, సర్కారియా కమీషన్, M.M పూంచీ కమీషన్, నీతి అయోగ్ - KEY**

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 4 | 3) 2 | 4) 2 | 5) 3 | 6) 4 | 7) 3 | 8) 1 | 9) 2 | 10) 3 | 11) 1 | 12) 2 | 13) 4 |
| 14) 4 | 15) 3 | 16) 3 | 17) 3 | 18) 3 | 19) 4 | 20) 3 | 21) 3 | 22) 2 | 23) 2 | 24) 2 | 25) 3 | 26) 2 |
| 27) 4 | 28) 2 | 29) 3 | 30) 3 | 31) 1 | 32) 4 | 33) 1 | 34) 2 | 35) 1 | | | | |